VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 337
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శనివారం 19 ఏప్రిల్ 2025

## 25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



సేవా తత్పరుడు... నిరాడంబరుడు... స్నేహశీలి..
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు
మరియు వాసవి జాగృతి జిల్లా అధ్యక్షులు
శ్రీ ఎస్.వి. మాధవ (మధు)
శ్రీమతి సునీత దంపతులకు
25వ వివాహ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని
శ్రీ వాసవి అమ్మవారిని ప్రార్థిస్తూ...

శ్రీ & శ్రీమతి ఎస్.వి.మాధవ (మధు) - సునీత గార్లు
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,
వాసవి జాగృతి జిల్లా అధ్యక్షులు,
చోడవరం, అనకాపల్లి జిల్లా



**డూండీ రాకేష్**
చైర్మన్
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పోరేషన్

**చిన్ని రామ సత్యనారాయణ**
రాష్ట్ర అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**సోమిశెట్టి వెంకటేశ్వర్లు**
కుడా చైర్మన్
కర్నూలు

**అంబికా కృష్ణ**
మాజీ శాసన సభ్యులు
ఏలూరు

**పెనుగొండ సుబ్బరాయుడు**
చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య
మహాసభ బిల్డింగ్ కమిటీ

**శేగు షణ్ముఖరావు**
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**నుదురుమాటి శ్రీనివాస్**
కోశాధికారి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**కంచర్ల ముత్యప్రసాద్**
ఉపాధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**పల్లపోతు వెంకటేశ్వర్లు**
ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**గోంట్ల రాంమోహన్ రావు**
అదనపు కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**దూపకుంట్ల శబరి వరప్రసాద్**
అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
యువజన విభాగం

**అత్తులూరి క్రిష్ణ కిరణ్**
కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
యువజన విభాగం

**చిన్ని పవన్ కుమార్**
కోశాధికారి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
యువజన విభాగం

**కొప్పురావురి రజిని**
అధ్యక్షురాలు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
మహిళా విభాగం

**అరవేటి నిర్మల**
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
మహిళా విభాగం

**కనమర్లపూడి శైలజ**
కోశాధికారి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
మహిళా విభాగం

**సిహెచ్. రవికుమార్**
కలం కౌంటర్
దినపత్రిక

# జన్మదిన వేడుకలు







**గన్నవరం,కలంకౌంటర్ :** రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి 60వ జన్మదినోత్సవం సందర్భంగా గన్నవరం విమానాశ్రయం వద్ద శుక్రవారం అభిమానులు, మిత్రులు మధ్య కేక్ కట్ చేస్తున్న మంత్రి పార్థసారథి..

## 20 న ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జరిగే సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - బత్తుల మురళి

**నరసరావుపేట,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం ఇస్సప్పాలెం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య అన్నదాన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రింట్ ,మీడియా ఎలక్ట్రానిక్ మీడియా యూట్యూబ్ ఛానల్ వారికి జరిగే సన్మాన కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ పాత్రికేయ మిత్రులందరు పాల్గొనవలసినదిగా కన్వీనర్ బత్తుల మురళి మీడియా సమావేశంలో కోరారు. నా తండ్రి కీర్తిశేషులు బత్తుల వెంకటరత్నం, అచ్చుమాంబ జ్ఞాపకార్థం వారి సమయంలో ఆంధ్ర వెలుగు వారపత్రిక 25 సంవత్సరాలు నడిపా రనీ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర జర్నలిస్టు నాయకులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, మాజీ మంత్రి,మాజీ శాసనసభ్యులు ,నాయకులు పాల్గొంటున్నారని తెలియజేసారు. మీడియా సమావేశంలో చేగు వెంకటేశ్వరరావు,జల్లి శ్రీనివాసరావు,కనమర్ల పూడి శారద, వెల్లంపల్లి కేశవరావు, పొత్తూరి నాగేశ్వరరావు,కేఎంఎల్ ప్రసాద్, కనమర్లపూడి లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతన బాధ్యతలు స్వీకరించిన జి.గోపి ని శుక్రవారం జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయవ్యవస్థ , భద్రతా వ్యవస్థ లు పరస్పర సహకారంతో సమర్థవంతంగా పని చేయాలని ఇరువురు ఆకాంక్షించారు. న్యాయశాఖకు పోలీసుశాఖకు ఉన్న సంబంధ బాంధవ్యాలు మరింత మెరుగు పడేలా చేస్తూ, నేరం చేసిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా పూర్తి సహాయసహకారాలు కావాలని, బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం అందించేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు డిఎస్పి సిహెచ్ రాజా , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్ ను వెల్లడించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ, కలంకౌంటర్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. "స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది.

## దొంగతనాలపై అవగాహన కల్పిస్తున్న సి ఐ వెంకటేశ్వరరావు





**కందుకూరు,కలంకౌంటర్ :** వాసవినగర్ లో రెండు ఇళ్ల ల్లో దొంగతనాలు జరిగిన నేపథ్యంలో కందుకూరు సి ఐ వెంకటేశ్వరావు వాసవి నగర్ వాసులులకు దొంగతనాలపై, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వాసవి నగర్ లో సి సి కెమెరాలు లేకపోవడం తో దొంగను పట్టుకోవడం ఆలస్యం అవుతుందని, అదే సీసీ కెమెరాలు కమిటీ వారు ఏర్పాటు చేసిఉంటే దొంగ త్వరగా ట్రేసవుట్ అవుతాడాని సి ఐ తెలిపారు. ఊర్లకు వెళ్లే ఇంటివారు విలువైన వస్తువులు భద్రపరుచుకొని, వాచ్ మెన్ కు, పక్కింటి వారికి చెప్పి వెళ్ళాని సూచించారు.మంచి తాళాలు ఇంటి కి వేసుకోవాలని అన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఇంటివారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సైబర్ నేరం జరిగిన ఒక గంటలోపు 1930 కి కాల్ చేస్తే మీ సొమ్ము లాక్ చేస్తారు. తెలియని వ్యక్తులు లకు ఫోన్ లో otp లు చెప్పవద్దు అని కోరారు. పిల్లలకు తల్లి దండ్రులు మంచి విలువలు నేర్పించాలని కోరారు.సోషల్ మీడియా లో అనవసరమైన పోస్టులు షేర్ చేస్తే అది చట్ట రీత్యా నేరం అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమం లో రూరల్ ఎస్ ఐ మహేంద్ర నాయక్, కమిటీ సభ్యులు, వాసవినగర్ వాసులు పాల్గొన్నారు.






# జిడిపిలో కోనసీమ జిల్లాను దాటి సత్య సాయి జిల్లా ముందుండటం కూటమి ప్రభుత్వ కృషికి నిదర్శనం

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్
- రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్
- మడకశిర నందు అతిపెద్ద సోలార్ పార్క్, డిఫెన్స్ పరిశ్రమ రాబోతున్నాయి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
- మడకశిర అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కృషి చేస్తున్నారన్న రాష్ట్ర మంత్రి సవితమ్మ

**మడకశిర,కలంకౌంటర్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ ఓకే చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మాట్లాడారు. ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు. టీటీడీలో వైసీపీ నాయకులు టిక్కెట్ల విక్రయాల అక్రమాలను కూడా బయటకు తీస్తామన్నారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశామని, గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ కితాబునిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికితీయనున్నట్లు ఇన్చార్జి మంత్రి అనగాని స్పష్టంచేశారు.

**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత..** రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు కర్నాటక బోర్డర్ లోఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎ చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈరోజు సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎంచంద్రబాబునాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించారని, కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, లోకేశ్ తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు. మడకశిరలో



సాగవుతున్న ఒక్క పంటను దృష్టిలో పెట్టుకుని, ఒక్క ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపిన విషయాన్నిమంత్రి గుర్తుచేశారు. మరికొన్నిపరిశ్రమలు కూడా తీసుకురాబోతున్నారన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధికంగా అభివృద్ధి జరుగుతున్న నియోజక వర్గం మడకశిర అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .... మంత్రులు, ఎంపీలను కలిసి నిధులు ఎక్కువగా రాబట్టుకుని, నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష కృషిచేస్తూ మడకశిర రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. సూర్య ఘర్ కింద సోలార్ నిధులు ఎక్కువగా తీసుకొస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అని తెలిపారు. మడకశిరలోని ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి..** రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను దృష్టిలోపెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలను తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరుచేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు ఉదయం పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల పక్కన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకోసం టెండర్లు సైతం పిలిచామని మంత్రి తెలిపారు.

గడిచిన అయిదేళ్ల సోలార్ ప్లాంట్లు పెట్టేవారిని అప్పటి ప్రభుత్వం తరమేసిందన్నారు. దీనివల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ వెనకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. దేశంలోనే రాయలసీమను సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

**మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్..** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంతో 24 గంటలూ సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా కుటీర పరిశ్రమలతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. సూర్యఘర్ పథకం వల్ల వినియోగదారుడిగా ఉన్న సామాన్యుడు విద్యుత్ ఉత్పత్తిదారుడిగా అవకాశం కలుగుతుందన్నారు. మిగులు విద్యుత్ ను యూనిట్ రూ.2.09 పైసలకు ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశముందన్నారు. మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ ఏర్పాటుకు ఎక్కువ లీజుతో భూసేకరణ చేయనున్నామన్నారు.

# విపత్తు సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు అమోఘం

- ట్రెండ్ సెట్ మాల్ లో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహణ
- ఫైర్ విభాగంలో అవసరమైన కొత్త వాహనాలు కొనుగోలు చేశాం
- కొత్త టెక్నాలజీ ద్వారా ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు
- వంగలపూడి అనిత, హోమ్ శాఖ మంత్రి

**అమరావతి,కలంకౌంటర్ :** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ట్రెండ్ సెట్ మాల్ లో శుక్రవారం మాకు డ్రిల్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్ లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంబవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు మాక్ డ్రిల్ నిర్వహించటం జరిగిందన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా వ్యవహరించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించటానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వం-కు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతుంటాయన్నారు. ఇందుకు కారణం 1944 ఏప్రిల్ 14 న ముంబాయి ఓడరేవులో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోవటం, 87 మంది సిబ్బంది గాయాలపాలవటం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థంగా ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలపై వివిధ కార్యక్రమాలు ఫైర్ సిబ్బంది నిర్వహిస్తున్నారన్నారు. 2025 కి అగ్ని సురక్షిత భారతదేశం తయారు కావాలనే ముఖ్య సందేశంతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అగ్ని మాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. విజయవాడ వరద సమయంలో 2 వేల ఇళ్లను ఫైర్ సిబ్బంది 150 ఫైర్ ఇంజన్లతో ఇళ్లను, రోడ్లను శుభ్రం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునికీకరణకు రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు



చేశామన్నారు.. జపాన్ నుంచి 3 వాహనాలు కొనుగోలు చేశామన్నారు. అందులో విజయవాడలో రూ. 10 కోట్ల తో అధునాతన టర్న్ టేబుల్ వ్యాన్, వైజాగ్ లో రూ. 20 కోట్లతో ఒక వాహనం, అదేవిధంగా తిరుపతిలో ఒక వాహనం కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకు తమ సేవలను అందించనున్నాయన్నారు. ఫైర్ విభాగంలో అవసరమైన 190 కొత్త వాహనాలు కొనుగోలు చేశామన్నారు. టెక్నాలజీ వినియోగించి ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరత ను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ స్టేషన్స్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. మాక్ డ్రిల్ లో భాగంగా ప్రదర్శించిన సిలిండర్ ఫైర్ డెమో బాగా చూపించారన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణా సంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. రాష్ట్రంలో పెద్ద నగరాల్లో అగ్ని ప్రమాదాలపై సేఫ్టీ ప్రికాషనరీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే ప్రతి ఒక్కరూ పానిక్ అవుతారన్నారు. అలా పానిక్



కాకుండా గ్యాస్ ప్రమాదం జరిగితే ఎలా నియంత్రించాలో చాలా బాగా డెమో చేసి ఫైర్ సిబ్బంది చూపించారన్నారు. విజయవాడ వరద ప్రమాద ప్రాంతాల్లో అగ్ని మాపక సిబ్బంది బాగా చేవలు అందించారన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సంచాలకులు మురళీ మోహన్, అడిషనల్ డైరెక్టర్లు జి. శ్రీనివాసులు, టి. ఉదయ్ కుమార్, రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఈ. స్వామి తదితరలు పాల్గొన్నారు.

మాక్ డ్రిల్: ట్రెండ్ సెట్ మాల్ లో నిర్వహించిన మాక్ డ్రిల్ లో స్థానిక సిబ్బందితోపాటు చాలామంది ప్రజల్లో అవగాహన కల్పించింది. ముఖ్యంగా వారు ప్రదర్శించిన గ్యాస్ ఫైర్ పై ముఖ్యంగా మహిళలు పానిక్ కాకుండా తడిబట్టను గ్యాస్ బండపై వేసి ఫైర్ ను ఆపడం స్థానిక సిబ్బందితో చేయించారు. ఇది పలువుర్ని ఆకట్టుకుంది. మాల్స్ లో ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు బాగా ప్రదర్శించారు. జపాన్ నుంచి కొనుగోలు చేసిన అధునాతన టర్న్ టేబుల్ వాహనం 55 మీటర్ల ఎత్తైన మాల్స్ లో అందించే సేవలు ప్రదర్శించారు. ఇంకా పలు ఫైర్ సేఫ్టీ విధానాలను ప్రదర్శించి ఫైర్ ను కంట్రోల్ చేసే విధానాలు ఫైర్ సిబ్బంది ప్రదర్శించారు.

# కృష్ణా తీరంలో కనకదుర్గమ్మ సన్నిధిలో ఆర్.ఎస్. బ్రదర్స్ 2వ షోరూమ్ అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవం







**విజయవాడ,కలంకౌంటర్ :** దక్షిణ భారతదేశంలోని కుటుంబాలలోని అన్ని తరాలవారి అభిరుచులనూ ప్రతిబింబించే విశ్వసనీయ బ్రాండ్ ఆర్.ఎస్. బ్రదర్స్ విజయవాడలో రెండవ షోరూమ్‌కు శుభారంభం చేసి, తమ రిటైల్ ప్రయాణంలో కీలకమైన మరో ఘట్టాన్ని నమోదు చేసుకుంది! పి.వెంకటేశ్వరులు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు , కీ?శే? పి.సత్యనారాయణ దూరదృష్టితో స్థాపించిన ఆర్.ఎస్. బ్రదర్స్%–% సంప్రదాయం, శైలి, సరసమైన ధరల సమ్మేళనంతో కుటుంబంలోని అన్ని తరాల వారికి అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందించడంలో అగ్రశ్రేణిలో ఉంటోంది. ఏప్రిల్ 18న జరిగిన ఈ ప్రారంభోత్సవం%–% ఫ్యాషన్, సాంస్కృతిక విలువలు, ఉత్సవ శోభను ప్రతిబింబించింది. విజయవాడ లోక్‌సభ సభ్యులు కేశినేని చిన్ని , విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ సభ్యులు బొండా ఉమామహేశ్వర రావు , కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలాస్వామి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, ఆర్.ఎస్. బ్రదర్స్ వారు తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ రంగానికి అందిస్తున్న సేవల గురించి ప్రోత్సాహకరంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా, జాతీయ అవార్డు గ్రహీత, సుప్రసిద్ధ నటీమణి కీర్తి సురేష్ విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో మంగళప్రదమైన శుభారంభాన్ని అందించారు. అనంతరం ఆమె– ఆర్.ఎస్ బ్రదర్స్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన రెండవ షోరూమ్‌లోని వైవిధ్యభరితమైన వస్త్రశ్రేణిని సందర్శించి, “విజయవాడ, ఆ పరిసరాల్లోని షాపింగ్ ప్రియులు ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రకాల వేడుకలకు అనువైన షాపింగ్ కోసం ఈ షోరూమ్‌ను తప్పక సందర్శించాలని, ఇక్కడి షాపింగ్ అనుభూతిని గుర్తుండిపోయే ఘట్టంగా హృదయాల్లో పదిలపరచుకోవాల”ని అన్నారు. విజయవాడ బీసెంట్ రోడ్ క్రాస్, ఏలూరు రోడ్‌లో ఏప్రిల్ 18న శుభారంభం జరుపుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్– రానున్న పెళ్ళి సంబరాలకు ఆహ్లాదకరమైన కొత్త కలెక్షన్లను సిద్ధం చేసింది. ఇందులో మహిళలు, పురుషులు, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన అద్భుతమైన వివాహ కలెక్షన్లలో అన్నిరకాల వస్త్రశ్రేణులూ షాపింగ్ ప్రియుల్ని తప్పక అలరిస్తాయి. విలాసవంతమైన కంచిపట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, పెట్టుడు చీరలు, నక్షత్రాల్లాగా అల్లిన లెహంగాలు, సొగసైన షెర్వాణీలు, ఉత్సవ కుర్తాలు, ముద్దుగా కనిపించే కిడ్స్‌వేర్... ఇలా ఎన్నో రకాల ఫ్యాషన్ ఎంపికలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ప్రారంభ ధరలు కూడా కేవలం రూ.150 నుంచి ఉండటం విశేషం. బడ్జెట్ ఏదైనా, ప్రతి ఒక్కరికి తగిన దుస్తులు ఇక్కడ లభిస్తాయి. ఆర్ ఎస్ బి రిటైల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు లి ఆంధ్రప్రదేశ్‌లో తమ బ్రాండ్ వేగంగా విస్తరిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబానికి శ్రేష్ఠమైన, నాణ్యమైన దుస్తులను సాంస్కృతిక విలువలు కలగలిపిన శైలిలో అందించాలన్నదే తమ లక్ష్యమని వారు తెలిపారు. ఆధునిక ధోరణులకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న తమ ప్రయాణాన్ని వారు వివరించారు. ఈ నూతన ప్రారంభోత్సవం ద్వారా ఆర్.ఎస్. బ్రదర్స్ తమ కస్టమర్ల నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఓవైపు నాలుగు లక్షలకుపైగా వైవిధ్యభరితమైన మోడళ్ళు విజయవాడ షాపింగ్ ప్రియులను ఆహ్వానిస్తున్నాయి. సంప్రదాయ వస్త్రాలు, పెట్టుడు చీరలు, పండుగలకై ప్రత్యేక కలెక్షన్లు, పాశ్చాత్య వస్త్రాలు, బ్రాండెడ్ మెన్స్‌వేర్ తదితరాలన్నీ అందుబాటులో ఉండి, ప్రతి సందర్భాన్ని మరపురాని అనుభూతిగా మార్చే విధంగా, అత్యంత ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన వస్త్రసంపద మీకోసం ఎదురుచూస్తోంది. పెళ్ళి వేడుకలకు సిద్ధమవుతున్నా, కుటుంబానికి షాపింగ్ చేస్తున్నా ఇదే సరైన సమయం! ఆర్.ఎస్. బ్రదర్స్ మీ ఫ్యాషన్, సంప్రదాయం, ఉత్తమ విలువలకు సవినయంగా స్వాగతం పలుకుతోంది! పండుగలా సాగే సరదా షాపింగ్ అనుభూతి కేవలం బీసెంట్ రోడ్ క్రాస్, ఏలూరు రోడ్, విజయవాడ ఆర్.ఎస్. బ్రదర్స్‌లో మాత్రమే!







# వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

- ఆర్.ఎస్ బ్రదర్స్ నూతన షో రూమ్ ప్రారంభం
- హాజరైన ఎంపి కేశినేని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా







**విజయవాడ,కలంకౌంటర్ :** ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులు ధైర్యంగా తమ వ్యాపారాలు విస్తరిస్తున్నారు.నూతనంగా ప్రారంభిస్తున్నారు. వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్ షోరూమ్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువనాయకుడు బొండా సిద్దార్థ కూడా పాల్గొన్నారు. ముందుగా ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా జ్యోతి ప్రజ్వలన చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందువుంటుందన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. వారు ట్యాక్స్ కట్టడంతో పాటు, ఎంతో మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందున్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇలాంటి పెద్ద పెద్ద షో రూమ్ లు రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తు లో ఇలాంటివి మరెన్నో రావాలని ఆకాంక్షించారు. వీటి ద్వారా ఎంతో మందికి జీవనోపాధి లభించి ప్రజల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు.

## శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఉలవపాడు మండలం కరేడు పంచాయితీ వాక గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు జరిగిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం లో శుక్రవారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం చేసి ఎమ్మెల్యే కి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఇళ్ళు లేని ప్రతీ పేదవారికి ఇళ్ళు కట్టించటమే ప్రభుత్వ లక్ష్యం

- గృహనిర్మాణ శాఖమంత్రి పార్ధ సారధి



**విజయవాడ, కలంకౌంటర్ :** రాష్ట్రం లో ప్రతీ పేద వాడికి అన్నీ సౌకర్యాలుతో ఇళ్ళు నిర్మించటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర గృహా నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు.రాష్ట్ర గృహా నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన ఎం.శివప్రసాద్ శుక్రవారం విజయవాడ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అంద చేసి మంత్రి కి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్బంగా మంత్రి గృహనిర్మాణ శాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై మేనేజింగ్ డైక్టర్ తో చర్చించి దిశా నిర్దేశం చేసేరు.జూన్ నాటికి నిర్దేశించిన ఇళ్ల నిర్మాణల పురోగతని శివప్రసాద్ మంత్రికి వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారులంతా కృషి చేస్తున్నారని,గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్ ప్రతీ రోజు జిల్లా కలెక్టర్లు తోనూ ఇతర అధికారులు తోనూ నిత్యం సిమిక్షితున్నారని,జిల్లాలోని సంభందిత అధికారులు ఆంతా ఇళ్ల నిర్మాణల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని మంత్రికి వివరించారు.గృహా నిర్మాణ శాఖ పనితీరు పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేసారు.ఘనంగా జన్మదిన వేడుకులు

**ఘనంగా మంత్రి కొలుసు జన్మ దిన వేడుకులు ..**

మంత్రి కొలుసు.పార్ధ సారధి జన్మ దిన వేడుకులు ఘనంగా జరిగాయి.హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రాయానికి వచ్చిన మంత్రికి ఘన స్వాగతం లభించింది.ఉమ్మడి కృష్ణా జిల్లాలు,పశ్చిమ గోదావరి జిల్లాల నాయుకులు,అధికారులు,కార్యకర్తలు,వివిధ వర్గాల ప్రజలు మేళా తాళటుతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్, లతో పాటు రాష్ట్ర మంత్రులు,పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయానంద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్,రాష్ట్ర సమాచార డైరెక్టర్ హిమాన్షు శుక్ల శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు,పార్టీ నాయకులు తదితరులు భారీగా తరలి వచ్చి మంత్రి కి అభినందనలు తెలియచేశారు



# 25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



సేవా తత్పరుడు... నిరాడంబరుడు... స్నేహశీలి..

అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు

మరియు వాసవి జాగృతి జిల్లా అధ్యక్షులు

## శ్రీ ఎస్.వి. మాధవ (మధు)

శ్రీమతి **సునీత** దంపతులకు

## 25 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని

**శ్రీ వాసవి అమ్మవారిని** ప్రార్థిస్తూ...

శ్రీ & శ్రీమతి **ఎస్.వి.మాధవ (మధు) - సునీత** గార్లు
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు,
వాసవి జాగృతి జిల్లా అధ్యక్షులు,
చోడవరం, అనకాపల్లి జిల్లా



**గోపిశెట్టి మనోహర్**
D.T.O.
అనకాపల్లి

**తిరువీధి వేణుగోపాల్**
ఫౌండర్ & ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్
వాసవి జాగృతి ఇంటర్నేషనల్

**బెల్లాల పెంటబాబు**
జిల్లా అధ్యక్షులు
వైజాగ్ రూరల్ జిల్లా
ఆర్యవైశ్య సంఘం

**వి. త్రినాధరావు**
జిల్లా అధ్యక్షులు
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆర్యవైశ్య సంఘం

**గోపిశెట్టి నాగేశ్వరరావు**
అదనపు సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

**కారుమూరి మహేష్**
ఏపీ ఆర్యవైశ్య మహాసభ వైద్య
ఆరోగ్య శాఖ ఇంచార్జి
వడ్లపూడి

**డా. సి.ఎస్ కుమార్**
గౌరవాధ్యక్షులు
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
నర్సీపట్నం

**కె. శేషగిరిరావు**
గౌరవాధ్యక్షులు
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
చోడవరం

**పల్లపోతు సంతోష్**
జిల్లా ట్రెజరర్
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
చోడవరం

**ఎస్ శ్రావణ్**
అదనపు సెక్రటరీ
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
నర్సీపట్నం

**తమ్మన సుబ్రమణ్య గుప్త**
సెక్రటరీ
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం

**శ్రీనాదు శ్రీనివాసరావు**
జిల్లా ఉపాధ్యక్షులు
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
వి మాడుగుల

**బి. రాజేష్**
అదనపు కోశాధికారి
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
చోడవరం

**కె. నగేష్**
జాయింట్ సెక్రటరీ
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
చోడవరం

**పి. మురళీ కృష్ణ**
అదనపు కోశాధికారి
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
వి మాడుగుల

**పి. మోహనరావు**
పి ఆర్ వో
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
వి మాడుగుల

**వెలగా నారాయణ రావు**
అదనపు ఈసీ మెంబర్
అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం
నర్సీపట్నం

**పి. మల్లిఖార్జునరావు**
మండల అధ్యక్షులు
జీడికాడ మండల
ఆర్యవైశ్య సంఘం

**కె. భాస్కర్**
మండల అధ్యక్షులు
వి మాడుగుల
ఆర్యవైశ్య సంఘం

**బి.రాజారావు**
మండల అధ్యక్షులు..
రావి కమతం మండల
ఆర్యవైశ్య సంఘం

**శ్రీనాథ్ నారాయణరావు**
మండల అధ్యక్షులు
ఆనందపురం మండల
ఆర్యవైశ్య సంఘం

**కె. గోపీ**
సాయి మెడికల్స్
ఆనందపురం

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com